# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 25 నవంబరు, 2024 | పేజీలు :5


## ఆశీర్వదిస్తే పట్టభద్రులకు బాసటగా నిలుస్తా..

**అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి**



వివరాలు మెయిన్‌లో

## రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే ఉపేక్షించేది లేదు

*** నిందితుడు పాండు అరెస్టు, రిమాండ్‌కు తరలింపు**

*** జిల్లా ఎస్‌పి అఖిల్ మహజన్**



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల ప్రతినిధి** : గత నాలుగు సంవత్సరాలుగా ఒక ముఠాగా ఏర్పడి జిల్లాలో ప్రభుత్వ రేషన్ బియ్యం ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తున్నా గుగులోతు పాండు అనే వ్యక్తిని ఇల్లంతకుంట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం వట్టిపల్లెకు చెందిన గుగులోతు పాండు బతుకుదెరువు నిమిత్తం సిరిసిల్ల జిల్లా జిల్లెల్లకు 15 సంవత్సరాల క్రితం వచ్చి ఇక్కడ స్థిర పడి గత 4 సంవత్సరాల నుండి కొంత మందితో ఒక ముఠాగా ఏర్పడిరేషన్ బియ్యం దందా నిర్వహిస్తూ వ్యాపారిలా ఎదిగాడు. జిల్లాలోని పలు మండలాలలో తిరిగి రేషన్ బియ్యం కొనుగోలు చేసి వాటిని పెద్ద మొత్తంలో మహారాష్ట్ర లాంటి ప్రాంతాలకు తరలిస్తున్నాడు. పాండు మీద రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముస్తాబాద్, తంగళ్లపల్లి, సిరిసిల్ల టౌన్, ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో 12 కేసులు, సిద్దిపేట జిల్లాలో 02 కేసులు నమోదు కాగా నిన్నటి రోజున నమ్మదగిన సమాచారం మేరకు ఇల్లంతకుంట మండలం కూనబోయినపల్లి గ్రామ శివారులో ఇల్లంతకుంట పోలీస్ వారు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలైన అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్‌లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని ఆహార భద్రతకు భంగం వాటిల్లితే ఎంతటివారైన ఉపేక్షించేది లేదన్నారు.

## అభివృద్ధే తమ ఎజెండా

**ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**



**ప్రజాపక్షం/ముధోల్** :అభివృద్దే తమ ఎజెండా అని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ స్పష్టం చేశారు.ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముధోల్,మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణానికి మంజూరైనా 60 లక్షల రూపాయల నిధులు ప్రొసీడింగ్ కాఫీని ఆయా నాయకులకు అందజేశారు.రోడ్డు,డ్రైనేజీ ల నిర్మాణం నాణ్యతతో కూడి ఉండాలని అధికారులను సూచించారు.నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు.అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వం అన్ని విధాలా సహకారం పొందుతామని తెలిపారు.ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నిధులు మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షుడు కోరి పోతన్న,పిఏసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,మాజీ ఎంపిటీసీ దేవోజీ భూమేష్,నాయకులు మోహన్ యాదవ్,వరగంటి పోతన్న,గడ్డం అనిల్ మహిళా నాయకురాలు దీపా తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న ప్రైవేట్ బస్సు





**ప్రజాపక్షం/శంకరపట్నం**:శంకరపట్నం మండలం వంకాయ గూడెం అయ్యప్ప కాలనీ వద్ద ఆదివారం తెల్లవారుజామున కారును ప్రైవేట్ బస్సు ఢీకొంది. మండలంలోని కేశవ పట్నం గ్రామానికి చెందిన చింతం సత్యనారాయణ, కాటం వెంకటరమణారెడ్డి, గొట్టెముక్కల సుధాకర్‌లు కలిసి వంకాయ గూడెం అయ్యప్ప కాలనీ నుంచి అయ్యప్ప దేవాలయానికికారులో బయలుదేరారు. హుజురాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న ప్రైవేట్ బస్సు వీరి కారును వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు వెనుక బాగం నుజ్జునుజ్జు కాగా కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అయ్యప్ప భక్తులు క్షేమంగా ఉన్నారు. కాగా ఈ ప్రమాదంలో దాదాపు రూ.3లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు కారు యజమాని, అయ్యప్ప భక్తులు చింతం సత్యనారాయణ కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## పేకాట స్థావరంపై దాడి...

**పదిమందిపై కేసు నమోదు**

**ప్రజాపక్షం/వాంకిడి** :వాంకిడి మండలం బంబార గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి పది మంది నిందితులపై కేసులు నమోదు చేయడం జరిగిందని వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ తన పోలీస్ సిబ్బందితో కలసి ఆదివారం సాయంత్రం 4గంటలకు బంబార గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడులు నిర్వహించామని, ఈ దాడుల్లో 10మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.4,500 నగదును స్వాధీనం చేసుకొని నింధితులపై కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిషేదిత జూదం, మట్కా, పేకాట లాంటి కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే 87126 70531కు కానీ, డయల్ 100 కు కానీ సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.



## కుటుంబ సభ్యుల వివరాలు నమోదు

**ప్రజాపక్షం/జైనూర్:**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయని వారి కోసం తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జైనూర్ ఎంపిడిఒ సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మండలంలో నేటికి 95శాతం పూర్తి చేయబడిందని, సర్వేలో నమోదు చేయించలేని వారి కోసం జైనూర్ తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఎవరైన కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయనిచో 8919085386 నంబర్‌లో సంప్రదించి వివరాలు నమోదు చేయించుకోవాలని, లేదా సంబందిత పంచాయతి కార్యదర్శిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

## పరీక్షా కేంద్రాల సందర్శన

**ప్రజాపక్షం/ఖానాపూర్:**నిర్మల్ జిల్లాలో జరుగుతున్న ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలకు నిర్మల్ లో 2,బైంసా లో 2,ఖానాపూర్ లో 1,మొత్తం 5 కేంద్రాలు ఏర్పాటు చేశామని ఈ పరీక్షా కేంద్రాలలో అన్నీ వసతులు కల్పించామని,విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాయాలని,కాపీయింగ్ కి పాల్పడొద్దని విద్యాధికారి రామారావు సూచించారు.ఖానాపూర్ కేంద్రంలో మొ త్తం 237 విద్యార్థులకు గాను 237 మం ది 100 శాతం మంది హాజరు అయ్యార ని,ఎవరు గైర్హాజరు కాలేదని వారు తెలిపా రు.ఈ కార్యక్రమంలో పాఠశాల మండల విద్యాధికారిప్రేమ్‌సాగర్,లింబాద్రిలుపాల్గొన్నా రు.

## ఎన్‌సిసి దినోత్సవ సంబరాలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఎన్‌సిసి దినోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఎన్‌సిసి దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రమదానం , చెట్లు నాటడం మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎన్‌సిసి కేర్ దివ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమారెడ్డి మాట్లాడుతూ ఎన్‌సిసి విధ్యార్థులలో క్రమశిక్షణతో పాటు జాతీయభావంతో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో విధ్యార్థులు చేసినటువంటి పిరమిడ్లు,సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## కొనుగోళ్ళు పూర్తి..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట** :మండల కేంద్రంలో ఉన్న ఐకెపి చైతన్య వీవోఏల అధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోళ్ళు పూర్తి చేసుకున్నమని ఆడెపుశోభ అన్నారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరు రైసుమిల్లులకు వరిధాన్యాన్ని తరలించామని తెలిపారు. అక్టోబర్ 18న ప్రారంభం చేసి నవంబర్ 23తో 7700 వందల క్వింటాళ్ళ ధాన్యం తోకొనుగోలుముగించామన్నారు.నర్స వ్వ ,ఈసిమెంబర్‌లావణ్య,బీకెకార్తిక్ ఉన్నా రు.

## హక్కుల హననానికి వ్యతిరేకంగా సంఘటితం కావాలి

### గొర్రె పాటి మాధవ రావు



**ప్రజాపక్షం/బోధన్:**మానవ హక్కుల హననం ఏ కోణంలో జరిగిన వాటికి వ్యతిరేకంగా సంఘటితం అయి ఉద్యమించాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవ రావు అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆస్పత్రి మీటింగ్ హాల్‌లో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గడ్డం గంగులు ఆధ్వర్యంలో మానవ హక్కుల వేదిక ఏడవ జిల్లా మహాసభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మాధవ రావు హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రాథమిక హక్కులుగా గుర్తించిన జీవించే హక్కు భావ ప్రకటన స్వేచ్ఛ, నేటి ప్రజాస్వామిక వ్యవస్థలో అపహాస్యం పాలవుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. రాజ్యాంగ దార్శనికులు కలలు గన్న సమానత్వం, స్వేచ్ఛ హక్కులు మసక బారుతున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగ లక్ష్యాలు సాధించాలని ప్రభుత్వాలు కర్తవ్యంగా గుర్తించడం లేదని తెలిపారు. ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వాలు క్రూరంగా అణచి వేస్తున్నాయని, ఈ వైఖరి ప్రజాస్వామ్య రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వివరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సల్ప రమేష్, ప్రతినిధులు సరిత, అహ్మద్, అరుణ, రేఖ, మీన, సహాని, మారుతి, అరుణ్, నరేందర్, న్యాయవాదులు సంగం రమేష్, అన్వేష్, శ్రీనివాస్, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠకుల సౌకర్యార్థం గ్రంథాలయ ఆధునీకరణ

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**పాఠకుల సౌకర్యార్థం అవసరమైన మేరకు సౌకర్యాలు కల్పించి జిల్లాలోని గ్రంథాలయాలతో పాటు ధర్పల్లి గ్రంథాలయాన్ని ఆధునికరిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి అన్నారు. ఆదివారం ధర్పల్లి శాఖ గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. గ్రంథాలయ ఆధునీకరణకు 5 లక్షలు మంజూరు చేశామన్నారు. వీటితో పాఠకుల కోసం మౌలిక సదుపాయల కల్పన జరుగుతుందన్నారు. విద్యార్థుల కోసం పోటీ పరీక్షల నిమిత్తం అన్ని రకాల పుస్తకాలను గ్రంథాలయల్లో అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలోని 24 గ్రంథాలయాలలో సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అనంతరం ఆయన రికార్డులను పరిశీలించారు. జిల్లాలో మూడు గ్రంథాలయాలు పోచంపాడ్, నందిపేట్‌లతో పాటు సిరికొండ మండలంలోని గ్రంథాలయాన్ని నూతనంగా నిర్మించనున్నామన్నారు. జిల్లా కలెక్టర్ గ్రంథాలయ నిర్మాణం కోసం సిరికొండ మండల కేంద్రంలో 600 గజాల స్థలాన్ని కేటాయించనున్నట్లు గుర్తు చేశారు. నూతన గ్రంథాలయ నిర్మాణానికి త్వరలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిచే భూమిపూజ చేయించనున్నామన్నారు. కార్యక్రమంలో గ్రంథా పాలకుడు కిషన్, కాంగ్రెస్ నాయకులు సిహెచ్. నర్సయ్య, బొక్కల బాలయ్య, పాఠకులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...

### కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు...

**ప్రజా పక్షం /మెట్ పల్లి :** కాంగ్రెస్ రైతుల ప్రభుత్వం రైతులకు అండగా ఉండి ముందు నడిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు.. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వరి ధాన్యం , క్వింటాలకు 500 రూ. బోనస్‌చెల్లించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం, కొనుగోలు చేసి ప్రతి క్వింటాలుకు రూ. 500 రైతుల ఖాతాలలో బోనస్ గా, జమ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత 10 సంవత్సరాల పాటు రైతులకు ఏకకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ ఎన్నడు చేయలేదు, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో విడతల వారీగా పూర్తిగా రుణమాఫీ చేసింది, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లుతూ ప్రజలను రెచ్చగొట్టి అసత్య ప్రచారం చేస్తున్నారు, వీరి మాయ మాటలు ప్రజలు నమ్మొద్దని అన్నారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం కనుగోలు చేస్తుందని రైతులు అపోహలకు గరికావద్దని తెపిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైస్ మిల్లర్లతో కుమ్మక్కై అడ్డగోలుగా ధాన్యం లో కోతలు విధించి రైతులను నిలువుగా దోచుకుందని ఆరోపించారు, కేంద్రాల నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు కోరారు.

## వంగ మహేందర్‌రెడ్డిని గెలిపిద్దాం : పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** సం ఘం నుంచి వచ్చిన వ్యక్తికి సంఘం సమస్యలపై అవగాహన ఉంటుందని పిఆర్‌టి యు ప్రధాన కార్యదర్శి పూల్గం దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని బిఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మాన మహోత్సవాన్ని పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూల్గం దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కమలాకర్‌రావు, లక్ష్మ ణ్, మనోహర్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌గౌడ్, డిసిఇబి కార్యదర్శి సీతయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఘన ంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూల్గం దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ సంఘం నుంచి వచ్చి న వ్యక్తికి సంఘం సమస్యలపై అవగాహన ఉంటుందని అలాంటి వ్యక్తి వంగ మహేందర్ రెడ్డిని పిఆర్‌టియు ఎంపిక చేసిందని మనమందరం కలిసి కట్టుగా ఉండి గెలిపించుకుందామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని చేస్తానన్నారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసనమండలిలో ఉపాధ్యాయుల గొంతుకగా పని చేస్తానన్నారు. పిఆర్‌టియుకు చెందిన అభ్యర్థి ఎమ్మెల్సీగా ఉంటే అనేక సమస్యలు పరిష్కారమవుతాయని మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి అన్నారు. ఈ ఆత్మీయ సన్మాన మహోత్సవం పిఆర్‌టియు నాయకులు కిషన్, మధుసూదన్‌రెడ్డి, మురళి, రవీందర్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం /సిర్పూర్ టి:**రోడ్లు, రవాణా వ్యవస్థతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందని, రోడ్ల నిర్మాణంతో గ్రామాల్లోని ప్రజల ఇబ్బందులు తీరుతాయని సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ రావి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిర్పూర్ మండల కేంద్రంలోని వేంపల్లి గ్రామంలో (ఎస్‌డిఫ్) నిధులతో సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, మండల అధ్యక్షులు చౌదరి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శంకర్, సమీర్, మాజీ జడ్‌పిటిసి రాం నాయక్, మాజీ సర్పంచ్, కో ఆప్షన్ మెంబర్ ఖిజార్ హుసేన్, సీనియర్ నాయకులు ఫైసల్ బిన్ సులేమాన్, సోషల్ మీడియా ఇంచార్జ్‌మహేంద్ర,గ్రామస్తులుపాల్గొన్నా రు.

## పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో రూ.9 లక్షల వ్యయంతో రాజబోస్ ఇంటి నుంచి వడ్డె కనుకయ్య ఇంటి వరకు, జయభారతి స్కూల్ నుంచి పొన్నగంటి విజయలక్ష్మి ఇంటి వరకు చేపట్టే సిసి రోడ్డు నిర్మాణం కోసం పదో వార్డు కౌన్సిలర్ పొన్నగంటి విజయలక్ష్మి తో కలిసి మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్‌రావు భూమి పూజ చేవారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ 10వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణం పనులు ఇప్పటికే దాదాపు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన రోడ్లకు రూ.9 లక్షల వ్యయంతో భూమి పూజ చేసినట్లు పేర్కొన్నారు. వార్డుల్లో చెత్తాచెదారం లేకుండా చర్యలు చేపడుతున్నామని, అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పొనగంటి మల్లయ్యలున్నారు.

## వొడితల ప్రణవ్ బాబుకు సన్మానం



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**జమ్మికుంట వ్యవసాయమార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా నియామకమైన ఇల్లందకుంట మండలం లక్ష్మాజిపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జిని గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సంధర్బంగా ప్రణవ్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రైతు సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడురామారావు, సీనియర్ నాయకులుపరమేష్, సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, మూడెత్తుల మల్లేష్, ఎడ్ల కిషన్ రెడ్డి, ఉప్పుల అమరేందర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.లాల్ పాల్గొన్నారు.

## సెపక్ తప్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పూదరి



**ప్రజాపక్షం/రామగిరి:**సెపక్ తప్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన పూదరి సత్యానారాయణ గౌడ్ ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియం ఫతేమైదాన్ క్లబ్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షునిగా కానుగంటి సురేష్ కుమార్, ప్రధానకార్యదర్శిగా రిక్కల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా మినం వికెష్ కుమార్ లు ఎంపిక కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఉపాధ్యక్షునిగా పూదరి సత్యనారాయణ గౌడ్ తో పాటు సంయుక్త కార్యదర్శిగా గన్ను విజయభాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యునిగా కరుణాకర్ రెడ్డిలు ఎంపికయ్యారు. నూతన కార్యావర్గాన్ని సిఇఒ ప్రేమ్ రాజ్ శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు.

## ఐఎన్‌టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీకి సన్మానం

**ప్రజాపక్షం/రామగిరి:** రామగిరి మండలంలోని స్థానిక శ్రీపాద భవన్ ఐఎన్‌టియుసి ఆఫీసులో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, శీను బాబు, జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు నూతనంగా ఐఎన్‌టియు సి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకమైన మడ్డి రాజ్ కుమార్‌ను ఆదివారం ఘనంగా శాలువాలతో పూలమాలతో స న్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఐఎన్టియుసి నాయకులకు శ్రీధర్ బాబు, శీను బాబు గుర్తింపు ఇస్తారనడానికి మడ్డిరాజకుమా కు వచ్చిన పదవే నిదర్శనం అని రాబోయే రోజుల్లో ఐఎన్‌టియుసి లో కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పని చేసి పార్టీ యూనియన్ గెలుపులో ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య,మంథని అసెంబ్లీ నియోజకవ టర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్,మాజీ ఎంపీపీలు ,మాజీ జెడ్పిటిసిమైదంభారతివరప్రసాద్,మాజీ ఎం పి టిసి కొప్పుల గణపతి,మంథని నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులు మోత్కూరి అవినాష్, కాంగ్రెస్ పా ర్టీ నాయకులు వేగలోపు శ్రీనివాస్,వీరగోని లక్ష్మ ణ్,ఆసం రాజు, వీరవేన శ్రీను,పివి గౌడ్,శ్రీనివాస చారి మంగయ్య,మారకొండసంతోష్,తాటి సతీష్, బంకు మల్లేష్, పంజాల రాకేష్, భూద్దార్థి శీను,కటకం శీను అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య

**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండల కేంద్రంలో ఉంటున్న పొన్నాల అంజయ్య స్థానిక మధురానగర్‌లో గత మూడేళ్ల క్రితం ఇళ్లు నిర్మించుకున్నాడు. అందుకు దాదాపు రూ.10 లక్షల వరకు అప్పు చేశాడు. అప్పు తీర్చే మార్గం లేక కుటుంబ ఆర్థిక భారం ఎక్కువ కావడంతో అంజయ్య మనస్థాపానికి గురై వ్యవసాయానికి వాడే పురుగుల మందును మంగళవారం తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు అంజయ్యను ప్రభుత్వ హాస్పిటల్ తీసుకుపోగా పరిస్థితి విషయమించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎం హాస్పిటల్‌కు తరలించి చికిత్స చేస్తుండగా ఆదివారం తెల్లవారుజామున మరణించాడని వైద్యులు తెలిపారు. మృతుని కుమారుడు పొన్నాల రాజు ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు.

## కుర్తి గ్రామ మాల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**ప్రజాపక్షం/పిట్లం:** మండలంలోని కుర్తి గ్రామంలో మాల సంఘం కమిటీని ప్రధాన కార్యదర్శి నీరుడి మైశయ్య, ఉపాధ్యక్షుడు పతంగి సాయిలు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బేగరి సాయిలు, ఉపాధ్యక్షుడు పోతరాజు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా నీరుడి బాలరాజ్, కోశాధికారిగాకోశాధికారిగా రాజయ్య, సహాయ కార్యదర్శిగా పాపయ్య, సలహాదారునిగా సాయిలు, కార్యనిర్వాహక కార్యదర్శిగా రమేష్, మీడియా ఇంచార్జీగా సాయిలును ఎన్నుకున్నారు.

# ఈ నెల 27న సులభ్ కార్మికుల ధర్నా



**ప్రజాపక్షం /రామగిరి :** కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ఈ నెల 27న జరిగే సులబ్ కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పటేల్ పిలుపునిచ్చారు. ఆదివారం రామగిరి మండల కేంద్రంలోని సెంటనరి కాలనీలో మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా సుమారు 200 సులబ్ కాంప్లెక్స్ లను సింగరేణి హ్యాండ్ వార్ లో సులభ ఇంటర్నేషనల్ సంస్థకు ఇవ్వడం జరిగింది.దీనివల్ల ఒక్క కాంప్లెక్స్‌కు సుమారు 25 వేల రూపాయలు సింగరేణి యాజమాన్యం సులభ ఇంటర్నేషనల్ సంస్థకు చెల్లిస్తుంది.కానీ ఇక్కడ పనిచేస్తున్న కార్మికునికి 30 రోజులు అక్కడే పని చేస్తే 15000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, అది వీరికి నేటికీ పిఎఫ్ బోనస్ ,వైద్యం, ఇన్సూరెన్స్ ఎలాంటి చట్టబద్ధ హక్కులు అమలు కావటం లేదనీ వీరు చేస్తున్న పని వల్ల వచ్చే రోగాలకు బారిన పడి కొంతమంది కార్మికులు చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయనీ కానీ వీరిని పట్టించుకున్న పాపాన పోలేదనీ కాబట్టి వీరి సమస్యలను పలుదపాలుగా సింగరేణి సిఅండ్ఎండి కి డైరెక్టర్స్‌కు జి ఎం సి లకు లోకల్ జిఎం లకు విన్నవించినప్పటికీ పరిష్కారం కానందున ఈనెల 27వ తేదీన కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించాలని ఐఎఫ్టియు నిర్ణయించి డివిజన్ల సులభ వర్కర్లను కలవడం జరుగుతుందనీ కావున ఈ ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సారయ్య, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు చలికి గజగజ..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**సంక్షేమ వసతి గృహాలల్లో విద్యార్థులకు అందించే రగ్గులను రాష్ట్ర ప్రభుత్వం ఇంకా పంపిణి చేయకపోవడంతో విద్యార్థులు చలి బారినపడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని (ఎ.ఐ.ఎస్.ఎ.బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర నాయకులు (లా స్టూడెంట్) జవారే రాహుల్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వలు మారిన,అధికారులు మారిన సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మాత్రం తిప్పలు తప్పడం లేదని ఆయన అన్నారు.ఒక వైపు సరైన వసతులు లేని అద్దె భవనలలో హాస్టల్ నిర్వహణ కొనసాగుతు ఉంటే వాటికీ సరిఅయిన కిటికీలు,తలుపులు లేకపోవడంతో చలి నుండి విద్యార్థులు నరకాయతన అనుభవిస్తునరాని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రగ్గులను పంపించడంలో అలసత్వం వహించడం వలన విద్యార్థులు రాత్రి సమయంలో ఇబ్బందులకు గురవుతున్నారని,పేద విద్యార్థులంటే రాష్ట్ర ప్రభుత్వనికి చిన్న చూపో లేదా వారికీ ఓటు హక్కు లేదనే కారణమో తెలియదు కానీ విద్యార్థులకు అందించే మౌలిక సదుపాయల కల్పన పట్ల రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంపై విద్యార్థుల తల్లీదండ్రులు మండిపడుతున్నారని ఆయన అన్నారు.విద్యార్థులకు 2019 లో నాణ్యత గల రగ్గులను ప్రభుత్వం పంపిణి చేసింది అప్పటి నుండి ఇప్పటి వరకు నాసిరకమైన పలుచని రగ్గులను పంపిణి చేయడం జరిగిందని ఆయన అన్నారు.చలి నుండి విద్యార్థులు రక్షణ పొందేందుకు క్వాలిటి కలిగిన రగ్గులతో పాటు స్వేటర్లను పంపిణీ చేయాలి.కిటికీలు,డోర్లు లేని పాత బిల్డింగ్ లకు మారమ్మతులు చేయించి విద్యార్థులు చలి బారి నుండి కాపాడేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అధికారులు స్పందించి సకాలంలో విద్యార్థులకు రగ్గులను పంపిణి చేయాలనీ ఆయన కోరారు.

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారినిశిక్షించాలి..

### మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మ ణ్




**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** జగిత్యాల పట్టణంలో గత కొన్ని రోజులుగా క్రితం గాంధీ విగ్రహం, భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని జిల్లా పోలీసు అధికారులను డిమాండ్ చేస్తు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతిలక్ష్మ ణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో గాంధీ విగ్రహం అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండుగులను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను ఎంతటి వారైన నిందితులు ఎంతటి వారైన కఠినంగా శిక్షించాలని అన్నారు.

**ధ్వంసమైన విగ్రహాలకు మరమ్మత్తులు..**

గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన గాంధీ విగ్రహం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను జగిత్యాల మున్సిపల్ పక్షాన మరమ్మత్తులు చేపడుతామనిచైర్‌పర్సన్ ఆడువాల జ్యోతిలక్ష్మ ణ్ అన్నారు

# గిరి గ్రామాలకు అందని మిషన్ భగీరథ నీరు



**ప్రజాపక్షం/ వాంకిడి :**కొమురం భీం జిల్లా వాంకిడి మండలం పాటగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఏనోలి, కొలాంగూడ గ్రామాలకు ఇప్పటికీ మిషన్ భగీరథ నీరు అందడం లేదని యువజన సంఘ నాయకులు సిడం పగ్గు, దుర్గం దినాకర్ అన్నారు. ఆదివారం ఎనోలి, కొలాంగూడ గ్రామాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చ్ 28, 2024వ తేదీన సదరు గ్రామాలను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సందర్శించి గ్రామాల్లోని నీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటికి అది అమలుకు నోచుకోలేదని తెలిపారు. గ్రామంలోని ప్రజల నీటి అవసరాలు తీర్చేందుకు రెండు చేతి పంపులు ఉన్నాయని, వాటిలో నుండి కూడ సరిపడ నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం అవసరాల నిమిత్తం నీటి కోసం తెల్లవారుజాము 3 గంటల నుంచి క్యూ కట్టాల్సిన పరిస్థితి నెలకొందని, తాగడానికి కూడ నీటి అవసరం తీర్చని పరిస్థితుల్లో ప్రభుత్వం, అధికారులు ఉండడం శోచనీయమన్నారు. నీటి సరఫర కోసం మిషన్ భగీరథ అధికారులను అడిగితే ఇవాళ రేపు అంటూ అమాయకులైన గిరిజనులను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామంలోని నీటి సమస్యను పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు.

## ఎఐటియుసి గ్రామ కమిటీ నియామకం



**ప్రజాపక్షం/శంకరపట్నం:**శంకరపట్నం మండలం ముత్తారం ఎఐటియుసి గ్రామ కమిటీ అధ్యక్షునిగా నూనె రమేష‌న్‌ను నియమించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య తెలిపారు. కార్యదర్శిగా కుమార్, కోశాధికారిగా పల్లె రమేష్, సభ్యునిగా ధనుంజయ్ , లక్ష్మ ణ్, చంద్రమౌళి, భాస్కర్, రాయలింగం, ఐలయ్య, సదయ్య,చంద్రయ్య,శంకర్,సమ్మయ్యలనునియమించినట్లుతెలిపారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు..

### 15 రోజుల జ్యూడిషియల్ కస్టడి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలో గంజాయి అమ్ముతున్న వ్యక్తిని ఎల్లారెడ్డిపేట పోలీసులు వలపన్ని పట్టుకున్నారు.ఆదివారం దుమాల గ్రామ శివారులో ఉదయం తొమ్మిది గంటలకు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు చెక్అప్ చేశారు.గంజాయి సేవించడమే కాకుండా అమ్ముతున్నాడని పోలీసులు విచారణ చేపట్టారు.వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కన్నెపల్లి వాసి పబ్బతి రాహుల్‌గా గుర్తించారు.ఎల్లారెడ్డిపేట మండల పరిసర ప్రాంతాలలో గంజాయి అమ్ముతూ జల్సాలకు అలవాటు పాల్పడుతున్నడని పంచుల సమక్షంలో తేలింది,దీంతో ఆ వ్యక్తిపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించగా 15 రోజుల జ్యుడిషియల్ కస్టడికి తరలించామని పోలీసులు పేర్కొన్నారు.గంజాయి అమ్మినా,సేవించిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై రమాకాంత్ హెచ్చరించారు.

## ఎంఆర్‌పిఎస్ మహిళా అధ్యక్షురాలిగా లత




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి;**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడిపాపన్న ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలోని గణాంకాల భవన్‌లో జరిగిన మహిళా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మ ణ్, రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎలకపల్లి కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొత్తూరు లక్ష్మ ణ్ హాజరు కాగా వారి ఆధ్వర్యంలో మహిళా కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా మహిళా అధ్యక్షురాలిగా దమ్మగళ్ల లతను ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా లత మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ, జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మ ణ్, ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల రాజు, యూత్ జిల్లా అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి, జగిత్యాల యూత్ జిల్లా అధ్యక్షుడు దీకొండ అజయ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలువల మల్లయ్య, అధికార ప్రతినిధి అల్వాల రవీందర్, మహిళా జిల్లా ప్ర ధాన కార్యదర్శి తాటి చామంది, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడి నియామకం

**ప్రజాపక్షం/ తాండూర్:**తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా పుల్గం తిరుపతి నియామకమయ్యారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మియాపురం నాగేశ్వరరావు చేతుల మీదుగా తిరుపతి కి అందజేశారు. ఈ సందర్బంగా తిరుపతి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ప్రతిపాదించినందుకు ఉద్యోగులకు, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపకులకు, రాష్ట్ర అధ్యక్షునికి ధన్యవాదాలు తెలుపుతున్నాని, అలాగే ప్రైవేట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

**ప్రజాపక్షం/శంకరపట్నం**ఃతెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శంకరపట్నంలో అడహక్ కమిటీ పార్లమెంటు సభ్యుడు మోరె ప్రభాకర్ ఆద్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుపరిపాలన అందించడంతో పాటు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికీ తెలంగాణ అంతటా కనిపిస్తున్నాయి. అభివృద్ధి ఫలాలు అందుకున్న ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్నారని, అనేక మంది పార్టీ సభ్యత్వం పట్ల ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ప్రజల నుంచి సభ్యత్వం పట్ల మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి ఎడ్ల వెంకటయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఆరిఫ్, మాజీ కరీంనగర్ నగర అధ్యక్షుడు శ్రీధర్‌తో పాటు మండల నాయకులు , గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/ తాండూర్** ఃతాండూర్ మండలంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కాసిపేట, తాండూర్ ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం తాండూర్ ఎంపిడిఒ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్‌లు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించి కొనుగోళ్ళను వేగవంతం చేయాలని సొసైటీ అధికారులకు సూచించడం జరిగింది. అలాగే రైతులు తమ పంటను ఈ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవడం ద్వారా ప్రభుత్వం ప్రకటించిన సరైన మద్దతు ధర లభిస్తుందని, అలా కాకుండా దళారులకు అమ్మితే సరైన ధర రాకపోవడంతో ఆర్థికంగా నష్టపోతారని రైతులకు సూచించారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం / గొల్లపల్లి** ః జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ గూడూరి హేమంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో మధుమేహం, బిపి, కంటి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి గుండె పరీక్షలకు ఈసిజి చేయడం జరిగిందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 277 మంది గ్రామస్థులకు వివిధ విభాగాలలో వైద్య నిపుణులు వైద్య సేవలను నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్లు ఐఎంఏ అధ్యక్షులు గూడూరి హేమంత్, ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, మృదుల, వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, మాజీ సర్పంచ్ సిద్దంకి మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి గోస్కుల రాజన్న, మాజీ ఉప సర్పంచ్ బీర కిషోర్, భీమ సత్తెన్న, అవారి చందు, యువజన సంఘ సభ్యులు వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

## పోచమ్మ బోనాల మహోత్సవంలో ..అడ్లూరి ప్రభుత్వ విప్



**ప్రజాపక్షం / గొల్లపల్లి** ః జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం పెనుగుమట్ల గ్రామంలో ఆదివారం రోజున గ్రామస్థులు పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉపవాసం ఉండి, ప్రతి ఇంటి నుండి బోనం తయారు చేసుకుని మహిళలు భక్తి శ్రద్దలతో బోనం ఎత్తుకుని డప్పు చప్పుళ్లతో బైండ్ల పూజారుల విన్యాసాలతో శివసత్తుల ఆటపాటలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి నైవేధ్యంగా బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పోచమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు బాగుండాలని, గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని, ఆ పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏంఎంసి చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు నారాయణ గౌడ్, చిర్ర గంగాధర్, వెంకటేషం, శనిగరం మల్లేశం, రేవేల్ల లింగన్న, నేరేళ్ల మహేష్, ఆవునూరి శ్రీధర్, పూటూరి సతీష్ గౌడ్, కొండ వెంకటేష్ గౌడ్, లంబ లక్ష్మణ్, సతీష్ గౌడ్, రాజారావు, దేవేందర్ గౌడ్, ఎల్లాల లింగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, బుసర్తి రాకేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని అంబేద్కర్‌కు వినతి

**ప్రజాపక్షం/గంగాధర**ఃగ్రామ పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు భారత రాజ్యాంగ దినోత్సవం సంధర్బంగా ఆదివారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. తాజా మాజీ సర్పంచుల సంగం కరీంనగర్ జిల్లా జేఏసి అధ్యక్షుడు జోగు లక్ష్మిరాజం ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2019 నుంచి 2024 వరకు గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని , ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా గ్రామాలను తీర్చిదిద్దడంలో తమ వంతు కృషి చేయడం జరిగిందని తెలిపారు. బార్య మెడలో పుస్తెల తాడులు కుదువపెట్టి, అప్పులు తెచ్చి గ్రామ పంచాయతీలలో ప్రజల సౌకర్యార్ధం వీధి లైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాల్వల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, వైకుంఠధామాలు, పల్లె ప్రగతి, తాగునీటి పథకాల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపట్టామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడం వల్ల తాజా మాజీ సర్పంచులు మనోవేదనకు లోనవుతున్నారని అన్నారు. అదే విధంగా పనులకు చేసిన అప్పుల భారంతో అనేక మంది తాజా మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా త్వరగా పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఎం రేవంత్‌రెడ్డికి జ్ఞానోదయం కలగాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశామని తెలిపారు. తాజా మాజీ సర్పంచులు మేచినేని నవీన్‌రావు, వేముల లావణ్య అంజి, వేముల దామోదర్, యండి నసీరొద్దీన్, లక్ష్మి అంజనేయులు, ఆదిమల్లు, గంగాదర్, రామిడి సురేందర్, అలువాల తిరుపతి, సాగి మహిపాల్‌రావు, కంకణాల విజయేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, మేఘరాజు, ముక్కెర మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కస్బా ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి దినోత్సవం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** ఃనిర్మల్ పట్టణంలోని కస్బా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 77వ ఎన్సిసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్సిసి క్యాడేట్లు నిర్వహించిన విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.నిర్మల్ ప్రధాన వీధుల గుండా ఎన్సిసి దినోత్సవం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్,ఫస్ట్ ఆఫీసర్ యాటకారి సాయన్న మాట్లాడుతూ భారతదేశ మొదటి అతిపెద్ద ప్రభుత్వ రంగ యువ సైనిక సైన్యంగా ఎన్సిసి శిక్షణ నడుస్తుందన్నారు.ఎన్సిసి శిక్షణ వల్ల నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ విద్యార్థులకు అలవాడతాయన్నారు.నేటి యువత చెడు విన్యాసాలు లోను కాకుండా ఎన్సిసి లో చేరి సత్ ప్రవర్తన,క్రమశిక్షణ,సోదర భావం దేశభక్తి,నాయకత్వ లక్షణాలు నేర్చుకుంటున్నారన్నారు.ఎన్సిసి లో చేరిన విద్యార్థులకు 10 రోజుల ప్రత్యేక శిక్షణ క్యాంపు ఉంటుంది.అందులో ఫిజికల్ ఫిట్నెస్,డ్రిల్లు,వెపన్ ట్రైనింగ్,ఎన్సిసికు సంబంధించిన విషయ పరిజ్ఞానం,సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులతో భాగస్వామ్యం అవుతారు.విద్యార్థులు ఎన్సిసి లో చేరి దేశ సేవకు అంకితం కావాలన్నా.క్రమశిక్షణకు ఎన్సిసి మారుపేరుగా నిలిచింది అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,మధుసూదన్,ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నా రు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్** ఃచదరంగం ఆడటం వల్ల మానసిక ప్రశాంతత ఉంటుందని డిఎస్ఒ మీనా రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలికల గిరిజన సంక్షేమ క్రీడా మైదానంలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ చాంపియన్షిప్ పోటీల బహుమతి ప్రధానోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. క్రీడలను కొమురం భీం జిల్లా లో నిర్వహించడం ఎంతో అభినందనీయమని, మారుమూల గ్రామాలలో కూడా క్రీడాకారులను ప్రోత్సహించడానికి జిల్లా చెస్ అసోసియేషన్ కృషి చేయడం ఆనందకరం అని తెలిపారు. ఈ క్రీడలో రాణిస్తున్న వారికి విద్యా, ఉద్యోగ అవకాశాలలో ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం ఉందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అసోసియేషన్ చైర్మన్ ఈగ కనకయ్య, కొమరం భీం జిల్లా అధ్యక్షులు ఎస్ సంపత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు బోగే ఉపేందర్, ఆసిఫాబాద్ మాజీ ఎంపిపి మల్లికార్జున్, ఎసిఎంఒ ఉద్ధవ్, చెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన, టోర్నమెంట్ కన్వీనర్ ఎం రవీందర్,జాయింట్ సెక్రెటరీ, సమ్మయ్య పాల్గొన్నారు.

### రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్** ఃరాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ, జడ్జి యువరాజ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమి ప్రాంగణంలో సమతా భారత్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా మహోన్నతమైనదని అన్నా రు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మి నారాయణ, వైద్య నిపుణులు గోపినాథ్, భారత్ ఐక్య వేదిక ప్రతినిధులు ఆనంద్‌రావు,సంతోష్, ప్రవీణ్ కుమార్, ఆసిఫాబాద్ సెంటర్ కమిటీ అధ్యక్షుడుహోక్టు పాల్గొన్నారు.

## జిడికె 2ఎ ఇంక్లైన్ ఎఐటియుసి పిట్ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** ః సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2ఎ ఇంక్లైన్ ఎఐటియుసి పిట్ కమిటి డెలిగేట్ ల సమావేశం ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగింది. ఇట్టి సమావేశంలో ఏఐటియుసి జిడికె 2ఎ ఇంక్లైన్ పిట్ కమిటి ని ఎన్నుకోవడం జరిగింది, పిట్ సెక్రటరీ గా కారంపూడి వెంకన్న, అసిస్టెంట్ సెక్రటరీగా షేక్ అజీం పాషా ను ఎన్నుకున్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సంకె అశోక్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, బలుసు రవి పాల్గొన్నారు.

## కెజిబివిని సందర్శించిన విద్యాధికారి

**ప్రజాపక్షం/లక్ష్మణచందా** ఃజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం రోజు జిల్లాలోని లక్ష్మణచందా మండల కేంద్రంలో కెజిబివి జిల్లా విద్యాధికారి రామారావు సందర్శించి,పాఠశాల పరిసరాలను,వంటసరుకులు,భోజన నాణ్యతను,తరగతి గదులు, విద్యార్థుల ప్రవతిని పరిశీంచారు.శుభ్రత,నాణ్యత పాటించాలని,విద్యార్థుల ఆరోగ్యం పల్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ప్రత్యేక అధాకారి,సి.ఆర్,టి లకు పలు సూచనలు చేశారు. అప్రమత్తతో ఉండాలని,అవాంచనీయ సంఘటనలు జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోఏ.ఎస్.సి లింబాద్రి,కెజిబివి ప్రత్యేక అధికారి,సి.ఆర్,టి లు పాల్గొన్నారు.

## చండీ అతిరుద్ర మహాయాగానికి హాజరైన మాజీ మంత్రి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్** ఃనిర్మల్ జిల్లా కేంద్రంలో 84 విశ్వ శాంతి మహాయాగ మహోత్సవ కార్యక్రమం నవంబర్ 8 నుండి నవంబర్ 25 వరకు దిగ్విజయంగా జరుగుతున్న ఈ కార్యక్రమం నకు శనివారం రోజున మాజీ దేవాదాయ శాఖ మంత్రి సతి సమేతంగా అల్లోల విజయలక్ష్మి ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు,వినోద అమ్మ మురళీధర్ రెడ్డి రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవము నుకు హాజరై శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళ ఆశీస్సులు అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ప్రతిరోజు జరిగే హోమాలు,జపము,పారాయణము,అభిషేకము అయిత చండీ యాగము,అతిరుద్ర యాగం విశిష్టల వల్ల ప్రజానీకానికి శుభం జరుగును అని అయిత చండి,అతి రుద్ర,శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేక,చతుర్వేద పూర్వక మహా గణపతి,మహా సౌర్య,సుదర్శన,లక్ష్మీనారాయణ సహిత శ్రీమద్ భగవద్గీత ఇంతటి మహత్కార్యము మన నిర్మల్ కార్యక్రమంలో నిర్వహించడం నిజంగా మన అదృష్టమని దిగ్విజయం చేస్తున్న ప్రజానీకానికి సైతం మంచి జరగాలని అన్నారు.

## వన్య ప్రాణులకు హాని కలిగించొద్దు



**ప్రజాపక్షం/జైనూర్** ఃవన్యప్రాణులకు హాని కల్గించవద్దని, అటవీ సంపదను కాపాడవలిసిన బాధ్యత అందరిపై ఉందని జైనూర్, కెరిమేరి బఫ్ఫర్ జోన్ ఫారెస్ట్ రేంజ్ అధికారి సయ్యద్ మజారోద్దీన్ అన్నారు. ఆదివారం జైనూర్ మండలంలోని గౌరి, కోలామ్ గూడ, గ్రామస్తులతో సమావేశమై వన్య ప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వన్యప్రాణుల దాడిలో పశువులు గాయపడిన, చనిపోయిన తక్షణ సాయం కింద రూ.5వేలు అందించడం జరుగుతుందన్నారు. వన్యప్రాణులను వేటాడటం చట్టరీత్యా నేరమని, అడవులు, వన్య ప్రాణులతోనే మానవ మనుగడ ఉంటుందని, వాతావరణ సమతుల్యత అడవుల పెంపకంతోనే సాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాం సర్కార్ సింహ స్వప్నం, పోరాట యోధుడు కొమరం భీం

**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్ :** నిజాం సర్కార్ గుండెల్లో సింహంలా నిలిచి ఆదివాసి హక్కుల కోసం పోరాడిన పోరాట యోదుడు కొమురం భీం అని కొమురం భీం మనవడు కొమురం సోనేరావు, గొండ్వానా మహాసభ జాతీయ అధ్యక్షులు సిడం అర్జ్ మాస్టర్ ఆదివాసి కోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సోయం చిన్నన్నలు అన్నారు. ఆదివారం కొమరం భీం జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని పోతేపల్లి గ్రామంలో ఆదివాసి వీరుడు కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుడుం దెబ్బ రాష్ట్ర కన్వీనర్, ఆదివాసి కొలవార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచ్చయ్య, ఎంఎల్‌సి దండే విఠల్, సిర్పూర్ ఎంఎల్‌ఏ పాల్వాయి హరీష్ బాబు, మాజీ చైర్మన్ సిడం గణపతి, గొండ్వన్ పంచాయతీ రాయెంటర్ కుర్సింగా మోతీరంరాజ్, గోండు సేవాసమితి జిల్లా అధ్యక్షులు మడవి శ్రీనివాస్, ఆదివాసీ రాష్ట్ర



నాయకులు, గోండ్ వాన రాష్ట్ర నాయకులు సిడం అర్జు మాస్టర్, వివిధ సంఘాల నాయకులకు గ్రామస్తులు, మండల ఆదివాసి నాయకులు బాజా భజంత్రీలతో పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొమురం భీమ్ విగ్రహానికి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొమురం భీం మనవడు కొమురం సోనేరావు, తుడుం దెబ్బ రాష్ట్ర కన్వీనర్, ఆదివాసీ కొలవర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య మాట్లాడుతూ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీమ్, అడవిని జీవనోపాధిగా చేసుకున్న కొమురం భీమ్ నిజాం సర్కార్ ను ఎదిరించాడని తెలిపారు ఆదివాసీల క్షేమం కోసం చివరి వరకు పోరాడిన గొప్ప యోధుడు కొమరం భీం తమ అస్తిత్వం కోసం ఆదివాసులు నేటికి అలుపెరుగని పోరాటాలు చేస్తున్నారన్నారు. అయినప్పటికీ ఆదివాసి భూ రక్షణ చట్టం 1/70 చట్టం అమలు చేయడం లేదని వాపోయారు. ఆదిలాబాద్ లో నివసిస్తున్న 9 తెగలకు సంబంధించిన ఆదివాసి తెగల ప్రస్తుతం మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొమరం భీమ్ గడ్డ ఉద్యమాల గడ్డ స్ఫూర్తిదాయ ఉద్యమ పోరాటాలకు సింహం కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లాల 9 తెగల ఆదివాసీ పెద్దలు, నాయకులు, మహిళలు, యువకులు, గోండ్ వాడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ..

**ప్రజాపక్షం/నేరడిగొండ :** బోథ్ నియోజకవర్గంలోని పలు మండలాల బాధిత లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్,ఆదివారం నేరడిగొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేయడం జరిగింది.లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే పార్టీ ఏ ఆపద వచ్చినా అండగా మేముటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం



**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ డా. భోగ శ్రావణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బొడ్డు గంగన్న, నాయకులు దీటి వెంకటేష్, నరేష్, బొడ్డుపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణం



**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలంలోని మద్దెల్‌చెర్వు గ్రామంలో ఆదివారం నాడు గ్రామస్థులు హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం చేశారు. గ్రామంలో గల హనుమాన్ ఆలయంలో గ్రామస్థులు, భక్తులందరూ కలిసి సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. చాలీసా పారాయణం అనంతరం ఆలయంలో భజన కీర్తనలతో స్వామిని కొలిచారు.

## ప్రభుత్వ విప్‌ని కలసిన మైనార్టీ గురుకుల కార్యవర్గం

**ప్రజా పక్షం /వేములవాడ టౌన్:** మైనార్టీ గురుకుల రాష్ట్ర నాయకులు పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పిలుపుమేరకు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని కలిసిన తెలంగాణ మైనార్టీ గురుకుల కార్యవర్గం. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల 317 జీవో వల్ల నష్టపోతున్న రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలకి న్యాయం చేయాల్సిందిగా విన్నవించారు. ఇప్పటికే సబ్ కమిటీ నివేదిక అందించింది. కావున ప్రభుత్వం త్వరలో సమస్య పరిష్కరించవలసిందిగా కోరడమైనదని పేర్కున్నారు. దీనితో పాటుగా రాష్ట్రంలోని అన్ని గురుకులాలలో పాఠశాలల సమయం వల్ల అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు సతమతమవుతుండడంతో పాఠశాలల సమయం ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల 30 నిమిషాల వరకు పాత టైం ్ధం ని కొనసాగించవలసిందిగా కోరడం జరిగింది. విద్యార్థులు



సాయంత్రం వేళల్లో ఈ టైం ్ధం వల్ల చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించడం జరిగింది. పై విషయాలపై ప్రభుత్వ విప్ స్పందిస్తూ ప్రభుత్వానికి లేఖ రాస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ మైనార్టీ గురుకుల అధ్యక్షుడు మాలోతు శ్రీనివాస్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పోతు సతీష్, కోశాధికారి వట్టిమల్ల పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను దీవించిన హరీష్‌రావు

**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లతా శ్రీనివాస్ కుమారుడు వరప్రసాద్ వధువు శ్రీనీక్షితల రిసెప్షన్ వేడకకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి,



గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌లతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీణవంకకు చేరుకున్న హరీష్‌రావును బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ జడ్పి చైర్మన్ కనుమల్ల విజయ, ఫ్యాక్స్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** దివ్యాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వము నెరవేర్చాలని వికలాంగులకుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఇస్లాంబీన్ హసన్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగుల ఛలో హైదరాబాద్‌కు చెందిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు పెన్షన్‌ను పెంచి ఇస్తామని ఎన్నికల భాగంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్న పెంచిన పెన్షన్లను అందించట్లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము



దివ్యాంగులను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు రేగుంట కేశవరావు మాదిగ, దివ్యాంగుల సంఘం జిల్లా నాయకులు బన్న మూర్తి, బూరం శ్రీనివాస్, కుటికల రాజయ్య, మనోహర్, మొండి, సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిఇఒకు సన్మానం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జన విజ్ఞాన వేదిక నిర్మల్ జిల్లా కార్యవర్గ సభ్యులు బదిలీ పై నూతనంగా వచ్చిన నిర్మల్ జిల్లా విద్యాశాఖాధికారి రామారావును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి రామారావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వ్యాప్తంగా అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించి మూడనమ్మకాలను తొలగించటంలో ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డా. వినోద్,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంకం గంగాధర్,షేక్ రఫీక్,చెకుముకి కన్వీనర్ గాజర్ల నారాయణ వర్మ,సోషల్ మీడియా కన్వీనర్ దేవెందర్,సభ్యులు షేక్ నబీ,ఫయ్యాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసంగికి సిద్ధమైన రైతులు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని వివిధ గ్రామాలలో అనేక మంది రైతులు పొలాలను దుక్కి దున్ని చదును చేసి నీరు కట్టి నారుపోస్తున్నారు. 2024డిసెంబర్ మాసం చివరికల్లా ఆయా గ్రామాలలో రైతులు వరి నాట్లు వేయాలని ముందస్తుగా నారు పోసి వరినాట్లు వేయడానికి నారు మల్లు సిద్ధం చేసి పెడుతున్నారు. పొలాలలో వరి నాటు వేసే ముందు అందుకు తగినంతగా డీఏపీ వివిధ రకాల మందులను తెచ్చుకొని సిద్ధంగా ఉంచుతున్నారు. ప్రభుత్వం కూడా సొసైటీలలో రైతులకు అవసరమయ్యే మందులను సిద్ధంగా ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో ప్రభుత్వ సమీకృత గురుకుల పాఠశాల సముదాయాన్ని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేషం ఉత్తర్వులు జారీ చేశారు. మొదటి దశలో భాగంగా గతంలో 28 నియోజకవర్గాలకు మంజూరు చేసిన ప్రభుత్వం రెండో దఫా ధర్మపురితో పాటు తాజాగా మరో 25 నియోజకవర్గాలకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌లను మంజూరు చేసింది. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు మార్గం సుగమమం కాగా విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ప్రజాపక్షం/తాండూర్ :** తాండూర్ మండలంలోని తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199798 సం॥ పదవ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఐబి కేంద్రంలోని సురభి గోదాక్షేత్రా ఫంక్షన్ హాల్‌లో అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో, వివిధ రంగాలలో స్థిరపడి ఇన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ ఈ సమ్మేళనంతో స్నేహితులంతా ఒక చోట కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. అలాగే తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను స్మరించుకుంటూ ఈ సమ్మేళనానికి హాజరైన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.రామ్మోహన్ రావు, జగన్నాధం రావు, సురేందర్, ఎం.రామ్మోహన్ రావు, రవి, సుభాంగిణి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా 99వ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం /సిర్పూర్ టి :** భక్తి, ఆధ్యాత్మికతతో ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించిన సత్య సాయి బాబా చూపిన మార్గాన్ని ప్రజలు భక్తులు అనుసరించాలని సిర్పూర్ మాజీ ఎంఎల్‌ఏ కోనేరు కోనప్ప అన్నారు. ఆదివారం మండలంలోని షేక్ హైమద్ గూడలో భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సిర్పూర్ మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప రమాదేవి దంపతులు పాల్గొని భక్తులు, పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఆధ్యాత్మిక బోధనలతో ప్రజలకు ఉత్తమ మార్గనిర్దేశనం చేస్తూ, సామాజిక సేవాకార్యక్రమాలను నిర్వహించిన గొప్ప వ్యక్తి సత్య సాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖిజార్ హుసేన్ మాజీ ఎంపిటిసిలు మాజీ వార్డు సభ్యులు, మోహన్, ఇఫ్ఫాత్ హుసేన్ కారం నాని, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.